# నేటి యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించాలి

## తెలంగాణ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

## టిపిసిసి కార్యదర్శి ఎలిమిటి అమరేందర్ రెడ్డి



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం9, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10



# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా...

# తక్షణ చర్యలు

## బాబుల్ రెడ్డి నగర్ నగర్ లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కలిసిన కాలనీవాసులు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ నుండి మార్కండేయ నగర్ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై స్థానికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాలనీ తరపున మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ప్రజల ఇచ్చిన వినతి పై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే స్పందిస్తూ హెచ్ఎండబ్ల్యూఎస్ ఉ ఎస్బి అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని అన్నారు.డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు

# శివపార్వతుల కళ్యాణం చూతము రారండి

## ఆద్యంతం అలరించిన శివపార్వతుల కళ్యాణం



యాచారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి): శివపార్వతుల కళ్యాణం వీక్షకుల్ని అధ్యంతం అలరించింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నందివనపర్తిలో నందీశ్వరాలయంలో, సిద్ధేశ్వరాలయంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బియన్రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం నేత్ర పర్వంగా కొనసాగా వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుంటే, మంగళ వాయిద్యాల హోరులో కళ్యాణం కమనీయంగా రమణీయంగా జరిగింది. పార్వతీ, పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ పూలమాలలతో ఇంపుగా అలంకరించి కళ్యాణం కన్నుల పండుగగా జరిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి: జేఈఓ డాక్టర్ ఏ శరత్

## కళాశాల ప్రాంగణంలో వేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జేఈఓ





# ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా 24 ఫిర్యాదులు



# అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన ఎలా పనులు జరుగుతాయి

తుక్కుగూడ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్
టిపిఓ నోటీసులు లెక్క చేయరా
జిహెచ్ఎంసి అధికారులను కూడా లెక్కచేయకుండా
అక్రమ నిర్మాణాలు ఎలా
తుక్కుగూడ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్
అధికారి పై పలు అనుమానాలు
అక్రమ నిర్మాణాల పనులు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి ఎందుకు
చర్యలు తీసుకోరు
ఇదంతా టౌన్ ప్లానింగ్ అధికారికి తెలిసి జరుగుతున్న మౌనమేందుకు



# రోడ్లపై చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తప్పవు: జిహెచ్ఎంసి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి గ్రామానికి వెళ్లే దారిలో చెత్త వేసి రోడ్డు మొత్తం కంపు కంపు చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అదేవిధంగా దగ్గరలో ప్రభుత్వ పాఠశాల, ఆంజనేయ స్వామి దేవాలయం, వెంకట్ రెడ్డి కాలనీ, లింగంపల్లి గ్రామము మూడు,నాలుగు దిక్కుల వెళ్లే దారిలో ప్రతినిత్యము కూడలి దగ్గర రోడ్డుపై చెత్త వేసి కంపు చేస్తున్నారని రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు తెలిపారు. పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన పత్రికల ద్వారా తెలిపిన వాట్సప్ ద్వారా అధికారులకు తెలియజేసిన వారి ఇట్టి చెత్త పై తాత్కాలిక పరిష్కారమే కానీ శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని వారు తెలిపారు. ఇక్కడ మేము రిటైర్డ్ ఉద్యోగులము వృద్ధులము చిన్నపిల్లలు ఉన్నారు. చెత్త వేయడం వలన కుక్కలు మేకలు అక్కడ వచ్చి ఆ చెత్తను రోడ్డు నిండా చెల్లాచెదరము చేస్తున్నాయని వాటి వలన దోమలు,ఈగలు ప్రబలి అనేక రోగాలకు గురవుతున్నామని వారు మండిపడుతున్నారు. ప్రతినిత్యం స్వచ్ఛ ఆటోలు ఇక్కడ వస్తున్న ఆటోలో చెత్త వేయకుండా రోడ్లపై వేస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా శానిటేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పర్యవేక్షించి శాశ్వత పరిష్కారం చేయాలని అదే విధంగా రోడ్లపై చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడ చెత్త వేయకుండా చేయాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి స్వామి కళ్యాణం..కమనీయం

- అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్త జనం
- మల్లప్ప గుట్ట అభివృద్ధికై పర్యాటక శాఖ నుండి రూ.2 కోట్ల రూపాయల నిధులు మంజూరు
- నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు భక్తులు నాయకుల నుండి అభినందనలు కృతజ్ఞతల వెల్లువలు...







**తలకొండపల్లి ఫిబ్రవరి16 (ప్రజాజ్యోతి):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రజలందరూ భక్తి భావంతో ఉండి సన్మార్గంలో నడవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ ఈశాన్యంలో చెన్నార గ్రామ సమీపంలోని ఎత్తున కొండలపై వెలసిన శ్రీ మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ నిర్వాహకులు కన్నులపండువగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వామివారి కళ్యాణం పురస్కరించుకొని దేవత విగ్రహమూర్తులను శోభాయమానంగా అలంకరించి,బాజా భజంత్రీ మధ్యన వేద పండితులు గోపాల శర్మ,అక్షిత్ శర్మ, నారాయణ చారి,విశ్వేశ్వర్ శర్మలు స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు మాధవి– నారాయణ రెడ్డి,చుక్కాపూర్ గ్రామ వాస్తవ్యులు ఏమిరెడ్డి ప్రియాంక– పాండురంగారెడ్డిలు కళ్యాణ మండపంలో కూర్చుని స్వామి కళ్యాణాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మల్లప్ప గుట్ట దేవాలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అందరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మల్లప్ప గుట్ట అభివృద్ధి కోసం పర్యాటక శాఖ నుండి మంజూరు చేయబడిన రూ. 2కోట్ల రూపాయల ప్రొసిడింగ్ పత్రాన్ని ఆలయంలో ఎమిరెడ్డి పాండురంగా రెడ్డికి ప్రొసిడింగ్ పత్రాన్ని ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఆలయ అభివృద్ధి కోసం భక్తులు,దాతలు ముందుకు రావాలని వారు తెలిపారు. రోజురోజుకు మల్లప్ప గుట్ట ప్రాంతం దాతల సహకారంతో అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. అదేవిధంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవ సందర్భంగా ఆలయం ఎదురుగా వందల మంది భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. మల్లప్ప గుట్ట దిగువ భాగాన నుండి ఆలయం వరకు 42 విద్యుత్ స్థంబాలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసారు. అలాగే తలకొండపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మల్లప్ప గుట్ట అభివృద్ధి కోసం తమ స్వంతగా రూ. 50వేల రూపాయలు ఆలయ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,తెలంగాణ టాస్క్ సిఓఓ ఐక్యత ట్రస్ట్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్,ఆలయ చైర్మన్ ఏమిరెడ్డి కౌసల్య,గౌరవ అధ్యక్షులు ఏమిరెడ్డి పాండురంగారెడ్డి,ఆలయ ప్రెసిడెంట్ మ్యాకం పాండయ్య,ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,ఆలయ సెకరెటరీ మల్లారెడ్డి, పెంటారెడ్డి,శేఖర్ రెడ్డి,చుక్కాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసి దాసరి యాదయ్య,పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి,చెన్నారం సర్పంచ్ రాజు నాయక్,చుక్కాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏరువ రామలింగం,శ్రీధర్ రెడ్డి,కాగుల కుమార్,సురేందర్ రెడ్డి,రేణురెడ్డి,చెన్నారం మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,నారాయణరెడ్డి నాయకులు కాడిగ చంద్రకుమార్,కాడిగ రాకేష్,నాగోజు రాకేష్,దాసరి శ్రీను ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం

## - మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా

**తలకొండపల్లి/ఆమనగల్లు ఫిబ్రవరి16 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట అనేక పథకాలు అమలు చేస్తూ రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా అన్నారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందని వారు పేర్కొన్నారు. క్వింటాల్కు రూ. 500 బోనస్ కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 514. 36 కోట్లు విడుదల చేసిందని ఆమనగల్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ముదిరాజ్ తెలిపారు. వానాకాలం సీజన్లో సన్నాలు అమ్మిన రైతుల ఖాతాల్లో ఈ డబ్బులు జమ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఈ బోనస్ అదనంగా లభించనుందన్నారు. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మారేడ్‌పల్లి మండల పరిధిలోని 8 మంది లబ్ధిదారుల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పంపిణీ చేశారు. పికెట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ మొహమ్మద్ అసదుల్లా ఖాన్‌తో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగానే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులు ఆలస్యం కాకుండా త్వరితగతిన మంజూరు అవుతున్నాయని తెలిపారు. పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్ల సమయంలో తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు చెక్కులను వేగంగా అందజేయాలని ఆదేశించారని పేర్కొన్నారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అర్చకునికి ప్రోత్సాహం అందజేత



**తలకొండపల్లి ఫిబ్రవరి16 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారికి అభిషేకం వంటి కార్యక్రమాలు ఆలయ పురోహితుడి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల అనంతరం ఆలయ పురోహితునికి సోమవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కమిటీ మాజీ సెక్రెటరీ రాయి చెట్టి ఆంజనేయులు 50 కిలోల బియ్యం,అదేవిధంగా గ్రామ మహిళా నాయకురాలు సోప్పరి సంతోష 50 కిలోల బియ్యం మరియు సాలె శ్రీనివాసులు రూ. 1 వేయి రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తిరుమణి శేఖర్ గౌడ్,మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,ఆలయ కమిటీ మాజీ సెక్రెటరీ ఆంజనేయులు,టి. శ్రీనివాస్ గౌడ్,సోప్పరి శ్రీను,ఢిల్లీ. ఆంజనేయులు, ఢిల్లీ. కాజా,సోప్పరి జంగిలి,సాలె శ్రీను తదితరులు ఉన్నారు..

# సోప్పరి రాఘవేందర్‌కు నివాళులు అర్పించిన నాయకులు



**తలకొండపల్లి ఫిబ్రవరి16 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సొప్పరి రాఘవేందర్ గత సంవత్సరం యాక్సిడెంట్‌లో మృతిచెందారు. వారి వర్ధంతిని సోమవారం వెంకటపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై రాఘవేందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మాజీ వార్డు సభ్యులు సోప్పరి శ్రీను,సోప్పరి శేఖర్,సోప్పరి మహేష్,సోప్పరి శ్రీను,మార్ల శీను,పాపకంటి యాదయ్య,గౌర్రె. శ్రీకాంత్,సోప్పరి మహేష్, బైరపాక పురుషరాములు,సోప్పరి రాములు,సోప్పరి చిన్న జంగయ్య,సోప్పరి రాము సోప్పరి శేఖర్ తదితరులు ఉన్నారు.

## మాధవనంద సరస్వతి స్వామి వారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):**గచ్చిబౌలి డివిజన్.. నల్లగండ్ల లోని శ్రీశ్రీశ్రీ సోమేశ్వర స్వామి ఆలయం, శివాలయంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన పూజ కార్యక్రమాలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం శివునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, రాగం మల్లికార్జున్ యాదవ్, విజేందర్ రెడ్డి, యాదగిరి, కొండల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, శివ కుమార్ గౌడ్, బాలకృష్ణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి ఆసుపత్రిలో అన్ని వైద్య సేవలు అందుబాటులో నీలాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ చైర్మన్ జితేందర్ రెడ్డి



**అబ్దుల్లా పూర్ మెట్టు ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన నీలాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అందరికీ అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ జితేందర్ రెడ్డి తెలిపారు. కిడ్నీ స్టోన్స్ యు ఆర్ ఎస్ ఎల్, పి సి ఎన్ ఎల్ సర్జరీల ఆరోగ్యశ్రీ సేవల కోసం హయత్ నగర్ లోని తమ నీలాద్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్య ఏదైనా పరిష్కారం తమ నీలాద్రి హాస్పిటల్ లో లభిస్తుందని ఆయన్ని వైద్య విభాగాలు ఒకేచోట ఉన్న అత్యాధునిక హాస్పిటల్ అని, ఇప్పుడు తమ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సదుపాయం కూడా అమలు చేస్తున్నామని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది పర్యవేక్షణలో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.

## చిన్న రావిరాల గ్రామపంచాయతీలో మహిళా భవనానికి శంకుస్థాపన



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని చిన్న రావిరాల గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నూతన మహిళా భవనానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబ్దుల్లాపూర్ మెట్టు ఎంపీడీవో శ్రీ వాణి విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష శంకర్ రెడ్డి, బండారు అనిత, ఆకిటి రామకృష్ణారెడ్డి, అబ్బావతి బాలయ్య, నారెడ్డి రిషిత సతీష్ రెడ్డి, రాపోలు మల్లేష్, బండారు సత్యనారాయణ, ఏఈ సూర్య తేజ, చెరుకు భాగ్యమ్మ, స్థానిక నాయకులు కళ్లెం శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తున్న మిద్దెల మల్లారెడ్డి సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ని కలిసి మదినగూడ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో మదినగూడ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డులో స్ప్రింగ్ వాల్యూ స్కూల్ ముందు ఉన్న డ్రైనేజ్ ని కల్వర్టుగా మార్చే విధంగా చూడాలని కోరిన మిద్దెల మల్లారెడ్డి. అదేవిధంగా మదినగూడ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ పేస్ 3 లో గల పార్క్ ను అభివృద్ధి చేయమని మిద్దెల మల్లారెడ్డి కోరారు. నిరంతరం ప్రజల క్షేమమే ధ్యేయంగా ముందుకెళుతూ మదినగూడ డివిజన్ ను భవిష్యత్తులో సేవ చేసే అవకాశం ఇస్తే గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యుత్తమ డివిజన్ గా తీర్చిదిద్దుతానని తెలియపరుస్తున్న మిద్దెల మల్లారెడ్డి ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో సమన్వయపరిచి సమస్యను క్లియర్ చేసే విధంగా చూస్తానని తెలియపరుస్తున్న మల్లారెడ్డి దయచేసి భవిష్యత్తులో ప్రజలు మదీనాగూడ డివిజన్ కు సేవ చేసుకునే విధంగా దీవించి ముందుకు నడపాలని మిద్దెల కోరారు.

## ఎస్ టి ఎఫ్ బృందం పోలీసులు నిందితులను అరెస్టు చేశారు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ టి ఎఫ్ బృందం 'సి' ఈ క్రింది నిందితులను అరెస్టు చేశారు, వారి వద్ద (2. 2)కిలోల హషీష్ఆయిల్ ఉన్నట్లు గుర్తించి అది వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నిందితుల వివరాలు.. 1.అజిత్ నాగ నా/శీ సుబాకర్, 20 సంవత్సరాలు, హెల్పర్ గ్రామం మల్కన్‌గిరి, ఒడిశా 2. అరుణ్ పంగి తండ్రి విశ్వంత్, 25 సంవత్సరాలు, ఎలక్ట్రీషియన్, గ్రామం మల్కన్‌గిరి, ఒడిశా. పైన పేర్కొన్న ఇద్దరు నిందితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన సారపాక (వి)లో నివసిస్తున్నారు. 3.నందా ఖోసా తండ్రి సనా ఖోసా, 26 సంవత్సరాలు, డైలీ వేజ్ మేసన్, గ్రామం మల్కన్‌గిరి, ఒడిశా. 4.రబీ ముదులి స/ఓ ధన ముదులి, 20 సంవత్సరాలు, కార్మికుడు, మల్కన్‌గిరి రిలేషన్స్. 5.గోపాల్ హంతల్ స/ఓ బిక్లం హంతల్, 34 సంవత్సరాలు, రైతు రిలేషన్స్: కోరాపుట్, ఒడిశా (2.2 కేజీలు) రూ. 20 లక్షలతో హాషీష్ ఆయిల్ 2 మొబైల్ ఫోన్లు 02) బైకులు ఓడి 30 సి 8219, ఓడి 30 హెచ్ 4909అరెస్టు చేసిన నిందితులు, స్వాధీనం చేసుకున్న నిషిద్ధ వస్తువులు, కేసు పత్రాలను తదుపరి విచారణ కోసం భద్రాచలం ఎస్ హెచ్ ఓ కి అప్పగించారు.



## భక్తజన సందోహం.. మార్మోగిన శివనామ స్మరణం

### – భక్తి పారవశ్యంతో ఆలయాలు కిక్కిరిసిన భక్తజనం



**యాచారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నందివనపర్తి పరిసరాలన్నీ ఆధ్యాత్మికత భావం సంతరించుకోగా భక్తజన సందోహం నడుమ భక్తుల శరణు ఘోషతో శివనామస్మరణం మార్మోగింది. కిక్కిరిసిన భక్తజనంతో ఆలయాలు భక్తి పారవశ్యంతో ఉప్పొంగిపోయాయి. ఓంకారేశ్వరాలయం, నందీశ్వరాలయం, సిద్దేశ్వరాలయంలో భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయాల్లో దర్శనం ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించగా భక్తులు తమ భక్తీ ప్రపత్తులను చాటుకున్నారు. నందీశ్వరాలయం, సిద్దేశ్వరాలయంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితులకు అనుగుణంగా ముందస్తుగానే పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా భక్తులు ప్రజల రద్దీ కొనసాగింది. క్రమశిక్షణతో సజావుగా భక్తులంతా దర్శించుకునేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాలలో ఆలయాల్లో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి భక్తులు, ప్రజలు ఉపవాసాలు ముగించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కొంగళ్ల జోగిరెడ్డి, కంబాలపల్లి మల్లారెడ్డి, తేల్గమల్ల రవీందర్, సంగం రాజు, మహేందర్ రెడ్డి, కాళ్ళ జంగయ్య, నక్క మహేందర్, నుకం మహేందర్ ముచర్ల వెంకటరమణ, పంది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింపజేస్తుంది

### – కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారుకూకట్ పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు సమిష్టిగా బాలానగర్ డివిజన్‌లో నిర్వహిస్తున్న ఎం కె ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొదటి బాల్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కార్పొరేటర్ లు అన్ని డివిజన్ ల నుండి 10 టీం లతో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం వలన కార్యకర్తలలో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుంది అని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకుడు బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్ కోసం 10 టీంలు వచ్చాయి అని సోమవారం లీగ్ మ్యాచ్ లు జరుగుతాయని మంగళవారం సెమీఫైనల్, ఫైనల్ జరుగుతాయి అని తెలిపారు. 10 టీంలకు బోయినపల్లి బ్లాస్టర్స్, బాలానగర్ వారియర్స్, ఫతేనగర్ ఫైటర్స్, మూసపేట టైటాన్స్, అల్లాపూర్ అవెంజర్స్, బాలాజీనగర్ చాలెంజర్స్, కె పి హెచ్ బి సూపర్ 11, బేగంపేట స్ట్రైకర్, కూకట్ పల్లి కింగ్స్,



కో ఆర్డినేటర్ సతీష్ అరోరా నేతృత్వంలో బి ఆర్ యస్ యూత్ విక్టరీ 11 అని పేర్లతో పోటీకి సిద్ధ పడుతున్నాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ లు మందడి శ్రీనివాస్ రావు, పండాల సతీష్ గౌడ్, తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, ముద్దం నరసింహ యాదవ్, మాధవరం రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి, సభిహ గౌసిద్దిన్ నియోజకవర్గం కు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాలొన్నారు.

# మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి

– నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తిచేయాలి

– రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

– కాటేదాన్ లో 15.34 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్ డివిజన్, టి.ఎన్.జి.ఓ.స్, సాయి కాలనీలో 15.34 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో, సాయి కాలనీలోని బాప్టిస్ట్ చర్చి సమీపంలో 250 ఎంఎం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం, జాయింటింగ్ పనులను ఈ నిధులతో పూర్తి చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, జలమండలి అధికారులు జిఎం లక్ష్మి, డిజిఎం రేణుక, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

– ప్రతి శివరాత్రికి దర్శనానికి వచ్చే భక్తులకు అన్న సమారాధన చేయడం అభినందనీయం

– మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** శ్రీ రామలింగేశ్వర స్వామి దయవలన ఈ సంవత్సరం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కీసర మండల మున్నూరు కాపు సంఘం సభ్యులు అధ్యక్షుడు చిన్న మహేందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వర్ పటేల్, కోశాధికారి రమేష్ పటేల్ శివరాత్రికి దర్శనాని కోసం వచ్చే భక్తులకు అన్నదాన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్నూరుకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రతి శివరాత్రికి దర్శనాని కోసం వచ్చే భక్తులకు అన్న సమారాధాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు వచ్చి వెళ్లే భక్తులందరి పైన ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శులు కర్ర వెంకటేశ్వర్లు పటేల్, కార్య నిర్వహణ కార్యదర్శి ఆకుల సత్యనారాయణ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, జిల్లా అధ్యక్షులు అల్వారి ప్రదీప్ పటేల్, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి పంతుల మల్లయ్య పటేల్, ప్రచార కార్యదర్శి పెరుమాల రాజకుమార్ పటేల్, ఏనుగుల వెంకటేశ్వర్లు, లక్కాకుల సురేష్ పటేల్, పుప్పాల లక్ష్మీకాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులుగా ఉన్న గిరిజనులను, బంజారాలను చైతన్యవంతులను చేసిన ఘనత సేవాలాల్ మహారాజ్‌కే దక్కుతుంది

– టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** తండాల్లో చెట్టుకొకరు పుట్టుకొకరుగా సంచార జాతులుగా ఉన్న గిరిజనులను, బంజారాలను చైతన్యవంతులను చేసి ఒకటిగా చేసిన సేవలాల్ మహారాజ్ గొప్పతనం ఎంత చెప్పినా తక్కువేనని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను కైతలాపూర్ రాఘవేంద్ర బస్తీలో కైలా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సేవాలాల్ బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలు నిరుపమానమన్నారు. సంచార జాతులుగా ఉన్న నాయక్ లను అభివృద్ధి బాటలో పయనించేలా చేసిన సేవాలాల్ సేవలు కీర్తించదగినవన్నారు. బంజారాలకు సంబంధించి అన్నివేళలా అందరికీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రతన్ నాయక్, భీమ్లా, హరి, బౌసింగ్, స్వామి గౌడ్, భీమారావు, కిషన్, కృష్ణ, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి, కర్కే పెంటయ్య, ప్రతాప్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మొఇజ్, కృష్ణ రాజ్ పుత్, హుస్సేన్, గాదె శివ చౌదరి, సలీం, హరిప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కౌన్సిలర్లకు ఘన సన్మానం

– సన్మానించిన డాక్టర్ వైభవ్ రెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో బీజేపీ తరపున గెలుపొందిన ముగ్గురు కౌన్సిలర్లు 12 వ వార్డు మనీషా అనంత్ రెడ్డి, 10 వ వార్డు పెద్దోళ్ల దయాకర్, 3 వ వార్డు కరికే మీనాక్షి సత్యనారాయణల ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా బిజెపి జిల్లా యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనం. గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, పారదర్శక పాలన అందించాలని ఆశిస్తున్నాను. మున్సిపల్ పరిధిలో సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ తరపున సంపూర్ణ సహకారం అందిస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కౌన్సిలర్లను అభినందించారు



# గిరిజనులకు ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్..!

ఘనంగా సీడీ తండాలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు సర్పంచ్ మూడవత్ గబ్రు చౌహాన్



**నందిగామ, ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి);** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను సర్పంచ్ గాబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందిగామ మండలం చాకలిదానిగుట్ట లో జయంతి వేడుకలను పురస్కరించుకుని సేవాలాల్ మహరాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, రవీంద్ర నాయక్, వార్డు సభ్యులు మాధవి లక్ష్మణ్, రాజేష్ నాయక్, బుజ్జి, శాంతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ శాసనసభ్యులు కోన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని 55వ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఆ పరమశివుడితోపాటు మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు...అనంతరం ఆలయ అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి నా స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం సూరారం కట్ట మైసమ్మ వద్ద శివరాత్రి పర్వదిన జాగారణ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గుంజే షణ్ముఖ సాయి ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్లను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు...

# అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేత...

– మేడ్చల్ జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి )** మేడ్చల్ జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో అలియాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం సాధించింది. ఈ సం దర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అలియాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జిగా వ్యవహరించగా గెలుపొందిన కౌన్సిలర్లకు, అలాగే చైర్మన్‌గా ఎన్నికైన కంటం శిరీష కృష్ణ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైసిగారి శ్రీనివాస్, కొలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి: జేఈఓ డాక్టర్ ఏ శరత్

. కళాశాల ప్రాంగణంలో వేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జేఈఓ



**బోయినపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారాన్ని అందించడం అత్యంత ముఖ్యమని తిరుమల తిరుపతి దేవస్థానము (టీటీడీ) విద్యా వైద్య శాఖ జేఈఓ డాక్టర్ ఏ శరత్ పేర్కొన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ బోయినపల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధనీ సంస్కృత కళాశాల మరియు పాఠశాలను సోమవారం నూతనంగా నియమితులైన విద్యా వైద్య జేఈఓ డాక్టర్ ఏ శరత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణాన్ని సమగ్రంగా పరిశీలించి, కళాశాలలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలు, వైద్య సేవలు, భోజనశాల నిర్వహణ తదితర అంశాలను ఆయన సమీక్షించారు. ముఖ్యంగా భోజనశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ శరత్ మాట్లాడుతూ, "టీటీడీ తరపున విద్యార్థులకు అందించగలిగిన అన్ని సౌకర్యాలను సమకూర్చుతాము. పిల్లల ఆరోగ్యం, విద్యాభివృద్ధి మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. అలాగే ఆరోగ్య సంరక్షణలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలు కీలకమని పేర్కొంటూ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సురేందర్, ఉపాధ్యాయులు, శాఖాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా అన్నదానం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి )** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ శ్రీ శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత విశ్వేశ్వర సుబ్రమణ్యేశ్వర స్వామి వార్ల దేవస్థానము 191 ఎన్టీఆర్ నగర్ కాలనీలో శివాలయంలో శ్రీ మహాశివరాత్రి పర్వదినమున సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డిపాల్గొని ఆలయాన్ని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కమిటీ సభ్యులు కె ఎస్ ఆర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి తాజా మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సోమవారం తన బృందంతో కలిసి ప్రాంతంలోని దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా అస్మత్‌పేట్ ఛత్రిగడ్డ సాంబశివ దేవాలయానికి విచ్చేసి శివయ్య దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవానీనగర్ శ్రీ దుర్గా భవాని మాత టెంపుల్ శివాలయంలో అభిషేకం చేసి భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంత ప్రజల శ్రేయస్సు, శాంతి, సుభిక్షం కోసం ఎల్లప్పుడూ ప్రార్థనలు చేస్తానని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధు, నాగరాజ్, కుల్దీప్ సింగ్, రాకేష్ పద్మ, సాయిలు, శేఖర్, సుందర్, అంజయ్య, సతీష్, ఈశ్వరమ్మ, అర్చన, అలివేలు, సునంద తదితరులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం స్ఫూర్తితో గుట్టలో ఎర్రజెండాను ఎగురవేయడం ఖాయం

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి )** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బట్టి ప్రజలు సిపిఐ ని కోరుకుంటున్నారని దానికి నిదర్శనం కొత్తగూడెం కార్పొరేషన్ లో ఏ పార్టీలతో పొత్తు లేకుండా సిపిఐ ఒంటరిగా పోరాటం చేసి 60 సీట్ల గాను 23 సీట్లు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా ఏర్పడిందని దాన్ని గుర్తించి అటు కాంగ్రెస్ పార్టీ, ఇటు బి ఆర్ ఎస్ పార్టీ కొత్తగూడెంలో మేయర్ ఎన్నికలకు సిపిఐ కి సంపూర్ణ మద్దతును తెలియజేసిందని ఈ గెలుపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమైనదని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ విజయం సాధించినందుకు జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలను నిర్వహించడం జరిగింది, ప్రత్యర్థి పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్, టీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఓటర్లకు లక్షలాది రూపాలను పంచినప్పటికీ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతోనే సిపిఐ పార్టీ ఉన్నందువల్ల ప్రజలు డబ్బుకు కులానికి మతానికి లొంగకుండా సిపిఐ పార్టీకి ఓటు వేసి గెలిపించారని అన్నారు. జగద్గిరిగుట్ట లో కూడా సిపిఐ ప్రజల నాలుకలో నిత్యం ఉంటూ అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాడి విజయం సాధించిందన, ఇవాళ జగద్గిరిగుట్టలో బస్తీ దావఖానా, రోడ్డు వెడల్పు, ప్రభుత్వ వైద్యశాల లాంటివి ఏర్పాటు కోసం పోరాటం చేసి విజయం సాధించిందని అదేవిధంగా పరికిచెరువు పరిరక్షణ కొరకు, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భూముల పరిరక్షణ కొరకు, బస్ డిపో ఏర్పాటు కొరకు సిపిఐ పోరాటాలను నిర్వహిస్తున్నదని అందుకే రానున్న ఎన్నికల్లో జగద్గిరిగుట్ట ప్రజలు కూడా సిపిఐ ని గెలిపిస్తారని అన్నారు. సిపిఐ పార్టీని గెలిపించడానికి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి ఏఐవైఎఫ్ కార్యదర్శి వెంకటేష్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు సిపిఐ నాయకులు సదానంద్, కే వెంకటేష్, ఏం సహదేవరెడ్డి, ఏ కృష్ణ, నాగేష్ చారి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చారి, సామిల్, రవి, జానకి రామ్, ఇమామ్, నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కైతులపూర్ బరిలో రాష్ట్ర కార్మిక నాయకుడు రవి

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి కి టికెట్ ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి )** కూకట్ పల్లి వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికలే లక్ష్యంగా కూకట్ పల్లి లో రాజకీయాలు వేడెక్కాయి. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, కార్మిక నాయకుడుగా ఉంటూ ప్రతి కార్మికులకు న్యాయం చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, తనకంటూ ఒక మంచి పేరు పట్టణ కార్మిక నాయకుడు రవికి ఈసారి టికెట్ రేసులో నిలుస్తారనే ప్రచారం జోరందుకుంది.. కూకట్ పల్లి కైతలాపూర్ డివిజన్, ప్రాంతాల్లో నాయకుడు రవి కార్మికుల, ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.. ఎప్పుడు నేను పార్టీకి కార్మికులకు ప్రజలకు ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేశాను కాబట్టి ఈ ఒక్కసారి నాకు టికెట్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, అనుచరులు కోరుకుంటున్నారు.. ఈసారి తన విధేయతను అధిష్టానం గుర్తిస్తుందనే నమ్మకంతో ఉన్నారు.. ఉన్నప్పటికీ, సీనియారిటీ, సామాజిక సమీకరణాల రీత్యా ఈ ఈసారి అవకాశం తనకే దక్కుతుందని కార్మిక వర్గం బలంగా విశ్వసిస్తోంది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ జెండా మోసిన ప్రస్థానం కూకట్ పల్లి లో కీలకం.. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే పిలుపుతో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.. ఏ ఎన్నికలు వచ్చిన పార్టీకి కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేని కానీ కార్పొరేటర్ లోని దగ్గరుండి గెలిపించుకోవడం జరిగింది.. ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు, పార్టీ అధిష్టానం, స్థానిక ఎమ్మెల్యే నిర్ణయానికి శిరసావహించిన కార్మిక నాయకుడు రవి, సావ రాజిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజల్లోనూ మంచి సంబంధాలు కలిగి ఉన్నారు.. మారుతున్న రాజకీయ పరిస్థితులు, క్యా డర్ విజ్ఞప్తుల మేరకు.. గతంలో తాను ఎన్నో సా మా జిక సేవలు చేస్తూ పార్టీ పట్ల తనకున్న అంకితభావాన్ని అధిష్టానం పరిగణనలోకి తీసు కుంటుందని ఆశిస ్తున్నారు.. ఒకసారి అవకాశం కల్పిం చే సంప్రదాయం పాటిస్ా్తరని, తద్వారా సేవలను పార్టీ వినియోగిం చుకు ంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న అధిష్ఠానం, రాబోయే రోజుల్లో ఎటువంటి నిర్ణయం చేసుకుంటుందోనని ఉత్కంఠ కూకట్ పల్లి కైతులాపూర్ బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొంది... ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మిత్ర బృందం, టికెట్ తనకే వస్తుందని ఆశిస్తున్నారు..



# దేవర... సమతా వెంకట్‌రెడ్డి అనే నేను!"

## -చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఘన ప్రమాణ స్వీకారం

## -వైస్ చైర్మన్‌గా కాసుల రాము గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**చేవెళ్ల, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతూ మొదటి చైర్ పర్సన్ గా దేవర సమతా వెంకట్ రెడ్డి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఉత్సాహభరిత వాతావరణంలో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి విప్ జారీ చేయడంతో పార్టీ కౌన్సిలర్లు ఏకగ్రీవ ధోరణి ప్రదర్శించారు. ఉదయం 10 గంటలకు సమావేశ మందిరానికి చేరుకున్న సభ్యులు ప్రిసైడింగ్ అధికారి రంగారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అధ్యక్షతన 18 మంది కౌన్సిలర్ లుగా ప్రమాణ స్వీకారం చేసి కార్యక్రమానికి శుభారంభం పలికారు. మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు ప్రారంభమయ్యాయి. చైర్‌పర్సన్ పదవికి దేవర సమతా వెంకటరెడ్డి పేరును 15వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజా ఆగిరెడ్డి ప్రతిపాదించగా, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి కాసుల రాము గౌడ్ పేరును 8వ వార్డు కౌన్సిలర్ దవల్ గారి గోపాల్ రెడ్డి ప్రతిపాదించగా, 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి మద్దతు తెలిపారు. దీంతో రెండు పదవులు ఏకగ్రీవంగా నిర్ణయమై సభా వేదిక హర్షధ్వానాలతో మార్మోగింది. ఎన్నికైన చైర్‌పర్సన్ సమతా వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాములు గౌడ్ కు ప్రిసైడింగ్ అధికారి ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం అభిమానులు టపాసులు పేలిస్తూ ర్యాలీతో శ్రీ వెంకటేశ్వర ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, చాకలి ఐలమ్మ, మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా డాన్సులు చేస్తూ ముందుకు సాగారు.

**నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ ఎమ్మెల్యే**

చేవెళ్ల మున్సిపల్ నూతన పాలకవర్గ సభ్యులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మొయినాబాద్ మాజీ జడ్పిటిసి కాలె శ్రీకాంత్‌లు పూల బొకేలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం అభినందనలతో కళకళలాడగా, నూతన పాలనపై స్థానిక ప్రజల్లో ఆశాభావం వ్యక్తమైంది.





# బృందావన్ కాలని లో పెండింగ్ లో ఉన్న సేవరేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన నార్నె శ్రీనివాస్ రావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలని లో పెండింగ్ లో ఉన్న సేవరేజ్ పైప్ లైన్ పనులను, పలు అభివృధి పనులను జలమండలి సిబ్బంది, జిహెచ్ఎంసి వీధి దీపాల సిబ్బంది, కాలనీ వాసులతో కలసి తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో పర్యటించి పాత సెవెరేజ్ లైన్ను మార్చి నూతన సెవెరేజ్ పునర్నించాలని కోరగా, జలమండలి అధికారులతో కలసి చర్చించి, పరిష్కారం అయ్యే విధంగా పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు తెలిపారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొంవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అన్నివేళలా



ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర వారి సిబ్బంది, వీధి దీపాల ఇంచార్జి సుధాకర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన ఎలా పనులు జరుగుతాయి

**తుక్కుగూడ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్**
**టిపిఓ నోటీసులు లెక్క చేయరా**
**జిహెచ్ఎంసి అధికారులను కూడా**
**లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు ఎలా**
**తుక్కుగూడ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారి పై పలు అనుమానాలు**
**అక్రమ నిర్మాణాల పనులు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి ఎందుకు చర్యలు తీసుకోరు**
**ఇదంతా టౌన్ ప్లానింగ్ అధికారికి తెలిసి జరుగుతున్న మౌనమేందుకు**

**మహేశ్వరం ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి ఇమామ్ గూడ శ్రీశైలం జాతీయ రహదారుపై అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయి గతంలో పలు పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందించిన తుక్కుగూడ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు , టౌన్ ప్లానింగ్ అధికారి రఘునాథ్ అక్రమ నిర్మాణాల యజమానియానికి నోటీసులు పంపించామని తెలిపారు. నోటీసులు పంపించి చేతులు దులుపుకున్నారా...? లేక నోటీసులు పంపించామని తెలియనట్టు నటిస్తున్నారా...? నోటీసులు పంపించిన పనులు యధావిధిగా ఎలా జరుగుతాయి ఎందుకు జరుగుతున్నాయి ఇది అధికారులకు తెలియదా...? తెలిసి జరుగుతుందా లేక తెలియక జరుగుతుందా ఇదంతా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే



టిపిఓ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజలు నోటీసులు ఇచ్చిన పనులు జరుగుతున్నప్పుడు అధికారులు వచ్చి చర్యలు తీసుకోవాలి కదా ఎందుకు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నోటీసులు ఇచ్చిన పనులు జరుగుతున్నాయి అంటే టిపిఓ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు. అక్రమ నిర్మాణాల వారికి అధికారులు సహకరిస్తున్నారు. కనుకనే వారు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని టౌన్ ప్లాన్ అధికారిని మీడియా వారు సమాచారం ఇచ్చిన పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం

**జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు**

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటాం మరోసారి వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనుమతులు తీసుకోని నిర్మాణాలు చేపట్టాలని అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తుక్కుగూడ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు హెచ్చరించారు.

# శివపార్వతుల కళ్యాణం చూతము రారండి

## - ఆద్యంతం అలరించిన శివపార్వతుల కళ్యాణం

**యాచారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** శివపార్వతుల కళ్యాణం వీక్షకుల్ని అధ్యంతం అలరించింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నందివనపర్తిలో నందీశ్వరాలయంలో, సిద్ధేశ్వరాలయంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బియన్రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం నేత్ర పర్వంగా కొనసాగా వేద పండితులు వేద మంత్రాలను పఠిస్తుంటే, మంగళ వాయిద్యాల హోరులో కళ్యాణం కమనీయంగా రమణీయంగా జరిగింది. పార్వతీ, పరమేశ్వరులకు పట్టు వస్త్రాలు, ముత్యాలు, వజ్రాభరణాలు, వివిధ పూలమాలలతో ఇంపుగా అలంకరించి కళ్యాణం కన్నుల పండుగగా జరిపారు. కల్యాణ మహోత్సవాన్ని చూతము రండని పరిసర గ్రామాల నుంచి ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తిలకించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం కాగా పుణ్యాన్ని ఆశీర్వదించేలా పాల్గొన్న ప్రజలకు భక్తులకు సిద్దేశ్వర ఆలయంలో కొంగల్ల వెంకట్ రెడ్డి బ్రదర్స్, నందీశ్వర ఆలయంలో రాచర్ల వెంకటేశ్వర్లు అన్నదానం నిర్వహించారు. కల్యాణోత్సవంలో, అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కల్యాణోత్సవంలో నాయకులు నర్రే శ్రీశైలం, భాష, మూడేడ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా 24 ఫిర్యాదులు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు నర్సింగ్ ,అమెన్పూర్ , పటాన్చెరువు, మియాపూర్ శేరిలింగంపల్లి సర్కిల్లో అధికారులు ప్రజ ల నుంచి వినతులను స్వీకరించారు.కాగా మొత్తం 24 వినతులు అధికారులకు అందాయి . ఇందులో జోనల్ కార్యాలయంలో 5, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 8, నర్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 3 , మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 5, అమెన్పూర్ సర్కిల్ 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందిం చారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యల ను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# కొలువుదీరిన చేవెళ్ల మున్సిపల్ పాలకవర్గం

## - కాంగ్రెస్ 11, బీజేపీ 3, బీఆర్ఎస్ 4 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం



**చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం అధికారికంగా కొలువుదీరింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు. మొత్తం కౌన్సిలర్లలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 మంది, బీజేపీ నుంచి 3 మంది, బీఆర్ఎస్ పార్టీకి చెందిన 4 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా ప్రజాప్రతినిధులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గంతో చేవెళ్ల పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చౌదర్పల్లిలో వాలీబాల్ పోటీలు క్రీడాకారుల సందడి



**యాచారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** క్రీడాకారుల క్రీడా సందడి నడుమ యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనగా క్రీడలు యువతకు ఉల్లాసాన్ని, వీక్షకులకు ఆనందం కలిగించాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని చౌదర్పల్లిలో లకుమల్ల ఆనంద్, ఇతరులతోపాటు జెఎస్ఎం జట్టు సభ్యుల ఆధ్వర్యంలో అండర్ 14 విభాగంలో వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. టోర్నమెంట్లో జుట్టు శ్రీశైలం క్రీడాకారులకు వాలీబాల్, నెట్ అందజేశారు. ఈ పోటీల్లో దాదాపు ఏడు జట్లు పాల్గొన్నాయి. రసవత్తరంగా జరిగిన పోటీల్లో క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి క్రీడలో తమ సత్తా చాటారు. గెలుపొందిన క్రీడాకారులకి గ్రామానికి చెందిన ఎస్సై అమీర్పేట శ్రీశైలం ప్రథమ ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. గ్రామాల్లో క్రీడా నైపుణ్యలను వెలికి తీసేందుకు క్రీడలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. యువత చదువులతో పాటు క్రీడల్లో మరింత రాణించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గొరిగే మహేష్ నడికుడి శివ, జె ఎస్ ఎం జట్టు సభ్యులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## అంతారంలో ఘనంగా పంచలింగేశ్వరుని శివరాత్రి ఉత్సవాలు



**చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అంతారం గ్రామంలోని శ్రీ అమృత పంచలింగేశ్వర ఆలయం లో మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శశిభూషణాచారి, రాఘవాచారి, భాను చారి ఆధ్వర్యంలో బిల్వార్చన, కుంకుమార్చన, రుద్రహోమం, అభిషేకాలు వైభవంగా సాగాయి. గ్రామానికి చెందిన ఉగ్గి హైమావతి--వజ్రలింగం దంపతులు అగ్నిగుండం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అలాగే గ్రామ సర్పంచ్--ఉప సర్పంచ్ దంపతులు జుట్టు మంజుల రామస్వామి, కావలి స్వరూప వెంకటేష్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించి పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మహోత్సవాల్లో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.

## బీజేపీ కౌన్సిలర్లను సన్మానించిన నాంచేరి బీజేపీ నాయకులు



**చేవెళ్ల, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):**చేవెళ్ల మున్సిపల్ పరిధిలో బీజేపీ తరఫున గెలుపొందిన కౌన్సిలర్లను నాంచేరి బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం కౌన్సిలర్లకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు బీజేపీపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా కౌన్సిలర్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పారదర్శక పాలన అందించాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నంచేరి సర్పంచ్ ఫులు మామిడి అశోక్, ఉపసర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, బూత్ అధ్యక్షుడు కొత్తపల్లి సాయిరాం గౌడ్, అంతారం రాజలింగం గౌడ్ గోటూరి రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడుచింతల పల్లి మున్సిపల్ చైర్మన్ గా జాం.రవి



**శామీర్ పేట్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని జాం రవి ( బి ఆర్ ఎస్ )దక్కిచ్చుకుంది. మూడు చింతలపల్లి మున్సిపాలిటి లో మొత్తం 24 స్థానాలు ఉండగా చైర్మన్ పదవీకి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 13 కాగా బిఆర్ ఎస్ పార్టీ 14 స్థానాలు సాధించి ఏ పార్టీ మద్దతు లేకుండా మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. బిఆర్ఎస్ పార్టీ తరుపున 4వ వార్డ్ అభ్యర్థి జాం రవి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్ పర్సన్ గా మోరుగల్ శేషిరేఖ ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్ పదవికి జాం రవి పేరును విష్ణువర్ధన్ రెడ్డి ప్రతిపాదిం చగా, ర్యాకల నీరాజ్ గౌడ్ మద్దతు తెలిపారు. వైస్ చైర్ పర్సన్ పదవి కోసం శశిరేఖ పేరును నవీన్ ప్రతిపాదించగా, మాడబోయిన మౌనిక మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి మాట్లాడుతూ... నా గెలుపు కారణమైన పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటి ప్రజలు నన్ను నమ్మి నాకు ఇంత పెద్ద బాధ్యత ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేడుకలలో ఆకట్టుకున్న చిన్నారుల కూచిపూడి నృత్యం

**కీసర,ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి:** కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినం రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగాయి. ఒకవైపు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి శివనామస్మరణతో భజిస్తుండగా, చిన్నారుల నృత్య సంగీత ప్రదర్శనలు మరింత శోభను సంతరించుకున్నాయి. నృత్యప్రియా కూచిపూడి కళాక్షేత్రం నిర్వాహకులు జె లక్ష్మీనారాయణమార్గదర్శకత్వంలో సాధన చిన్నారులు కూచిపూడి నృత్యంతో ప్రేక్షకులను మైమరపించారు. శివతాండవ స్ఫూర్తితో, భక్తి కీర్తనలతో సమన్వయంగా ప్రదర్శించిన నృత్యం భక్తులను భక్తి పారవశ్యంలో లయబద్ధమైన అడుగు లు,హావభావాల సౌందర్యం,ఆధ్యాత్మికతతో నిండిన భావవ్యక్తీకరణ ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నారు. జిల్లా స్థాయిలో క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలను సమన్వయం చేస్తూ మేడ్చల్ --మల్కాజిగిరి జిల్లా యువజన క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డి, విద్యాశాఖ అధికారిణి ఐ. విజయకుమారి కార్యక్రమాల ఏర్పాట్లను అత్యుత్తమంగా నిర్వహించారు. వారి పర్యవేక్షణలో సాంస్కృతిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ మాట్లాడుతూ,బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం ఆలయ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. యువ కళాకారులను ప్రోత్సహిస్తూ భారతీయ సాంప్రదాయ కళలకు మరింత ప్రాచుర్యం కల్పిస్తామని తెలిపారు.



# గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం

### - సరస్వతి గూడ గ్రామంలో సీసీ రోడ్ పనులు ప్రారంభించిన
### - సరస్వతి గూడ సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి)** గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని సరస్వతి గూడ సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సరస్వతి గూడా గ్రామం లో ఎస్ డి ఎఫ్ నిధులతో మంజూరు అయినా సిసి రోడ్ పనులు సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నియోజకవర్గం ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే గా లేకున్నా నియోజకవర్గం అభివృద్దె లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తున్నారని గుర్తు చేసారు. సరస్వతి కూడా గ్రామంలో ఇలాంటి సమస్యలు లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బుసరామోని భాస్కర్,వార్డ్ మెంబర్లు బుసరామోని మల్లేష్,భూసారమోని లక్ష్మి దర్శన్, భూసరమోని మల్లేష్ , గులివి నరేష్ , మాదరమోని మనోహర రవీందర్ , భూసరమోని జ్యోతి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ బి యాదగిరి, కే శ్రీనివాస్, ఎం ప్రసన్న, కాల్వ ఇంద్రసేన, మాదర మోని శ్రీనివాస్ , అల్వాల మల్లేష్, మహేందర్, పుచ్చుల విజేందర్ , భూసర మోని చంద్రయ్య ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి కైతలాపూర్ లో జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో రాష్ట్ర కార్మిక నాయకుడు

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి కి టికెట్ ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలే లక్ష్యంగా కూకట్ పల్లి లో రాజకీయాలు వేడెక్కాయి. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, కార్మిక నాయకుడుగా ఉంటూ ప్రతి కార్మికులకు న్యాయం చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, తనకంటూ ఒక మంచి పేరు పట్టణ కార్మిక నాయకుడు రవికి ఈసారి టికెట్ రేసులో నిలుస్తారనే ప్రచారం జోరందుకుంది. కూకట్ పల్లి కైతలాపూర్ డివిజన్, ప్రాంతాల్లో నాయకుడు రవి కార్మికుల, ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఎప్పుడు నేను పార్టీకి కార్మికులకు ప్రజలకు ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేశాను కాబట్టి ఈ ఒక్కసారి నాకు టికెట్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే, బి ఆర్ టి యు రాష్ట్రకార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, అనుచరులు కోరుకుంటున్నారు. ఈసారి తన విధేయతను అధిష్టానం గుర్తిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. ఉన్నప్పటికీ, సీనియారిటీ, సామాజిక సమీకరణాల రీత్య ఈసారి అవకాశం తనకే దక్కుతుందని కార్మిక వర్గం బలంగా విశ్వసిస్తోంది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీ జెండా మోసిన ప్రస్థానం కూకట్ పల్లి లో కీలకం, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యే పిలుపుతో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన పార్టీకి కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేని కానీ కార్పొరేటర్ లని దగ్గరుండి గెలిపించుకోవడం జరిగింది. ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు, పార్టీ అధిష్టానం, స్థానిక ఎమ్మెల్యే నిర్ణయానికి శిరసావహించిన కార్మిక నాయకుడు రవి, సామాజిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజల్లోనూ మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. మారుతున్న రాజకీయ పరిస్థితులు, క్యాడర్ విజ్ఞప్తుల మేరకు, గతంలో తాను ఎన్నో సామాజిక సేవలు చేస్తూ పార్టీ పట్ల తనకున్న అంకితభావాన్ని అధిష్టానం పరిగణనలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నారు. ఒకసారి అవకాశం కల్పించే సంప్రదాయం పాటిస్తారని, తద్వారా సేవలను పార్టీ వినియోగించుకుంటుందని



విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న అధిష్ఠానం, రాబోయే రోజుల్లో ఎటువంటి నిర్ణయం చేసుకుంటుందోనని ఉత్కంఠ కూకట్ పల్లి కైతలాపూర్ బీఆర్ఎస్ శ్రేణుల్లో నెలకొంది. ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మిత్ర బృందం, టికెట్ తనకే వస్తుందని ఆశిస్తున్నారు.

# గరుగు రాజు ముదిరాజ్ అనే నేను

### -మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా గరుగు రాజు ముదిరాజ్ ఘన ప్రమాణ స్వీకారం



**మొయినాబాద్ : ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలో 22వ వైస్ చైర్మన్‌గా గరుగు రాజు ముదిరాజ్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మద్దతుదారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై అభినందనలు తెలిపారు. వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మొయినాబాద్ పట్టణ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం మున్సిపల్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను వెంటనే స్పందించి పరిష్కరించడం తన ధ్యేయమని స్పష్టం చేశారు. కార్యక్రమం ముగింపులో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

# మితిమీరిన డీజేసౌండ్స్.. వ్యక్తులపై కేసు నమోదు

**యాచారం, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**: అనుమతి లేని మితిమీరిన డీజే సౌండ్స్ తో అంతరాయం కలిగించిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. యాచారం ఠాణా పరిధిలో కొందరు వ్యక్తులు ఈ అంతరాయానికి కారణమైనట్లు పోలీసులు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 15న సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా తక్కలపల్లి తండాకు చెందిన కొందరు వ్యక్తులు యాచారం చౌరస్తాలో మధ్యాహ్న సమయంలో అనుమతి లేకుండా డీజే ఏర్పాటు చేసి అంతరాయానికి, శబ్ద కాలుష్యానికి విఘాతం కలిగించినట్లు చెప్పారు. ఎలాంటి అనుమతి లేకుండా హైవేపై కార్లు, బైకులతో ర్యాలీ నిర్వహిస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడంతోపాటు మితిమీరిన డిజె సౌండ్స్ తో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని చెప్పారు. డిజె సౌండ్స్ కు కారణమైన కొందరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఈ మేరకు దర్యాప్తు కొనసాగుతుందన్నారు. జన సమ్మర్ధం ఉన్న ప్రదేశాల్లో ఇలాంటి విఘాతం కలిగించే పనులకు ఎవరైనా పూనుకుంటే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# నేటియువతక్రీడలపట్ల ఆసక్తిచూపించాలి

### – తెలంగాణ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు
### – టిపిసిసి కార్యదర్శి ఎలిమిటి అమరేందర్ రెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి)** ఎలిమేటి రామ్ రెడ్డి మెమోరియల్ తెలంగాణ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు వైఎఆర్ కన్వెన్షన్‌మల్లాపూర్ బాలాపూర్ నందు నిర్వహించిన పోటీలు నిన్న అట్టహాసంగా ముగిసాయి. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పరిధిలోని వైఎఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఎలిమేటి రామ్ రెడ్డి మెమోరియల్ ఓపెన్ బాడీ బిల్డింగ్ అండ్ మెన్ ఫిజిక్ ఛాంపియన్‌షిప్ "మిస్టర్ తెలంగాణ ఐకాన్ క్లాసిక్ – 2026" పోటీలు టీపీసీసీ సెక్రటరీ ఎలిమేటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి బాలాపూర్ సి ఐ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పిసిసి కార్యదర్శి ఎలిమిటి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూనేటియువతకు క్రీడలు ఎంతో ముఖ్యం మని మానసిక వికాసానికి శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణకు మనిషి ఉన్నతికి మార్గదర్శకాలని కొనియాడారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి ఇలాంటి క్రీడల్లో రాణించాలని ఇలాంటి క్రీడలను ప్రోత్సహించడం నాకెంతో ఆనంద దాయకామని అన్నారు. ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఎలిమేటి అమరేందర్ రెడ్డిని అభినందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, గోవర్ధన్ రెడ్డి వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కో ఆప్షన్ మెంబర్ రఘునందన చారి, మాజి కార్పొరేటర్ ఎర్ర జైహింద్, బాల్ లింగని జంగయ్య, అహ్మద్ బామ్ , శ్రీకాంత్ వంగేటి మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ యూత్ ప్రెసిడెంట్ శ్రీధర్, తోట్ల భాను ప్రసాద్ చలపతి రెడ్డి, రాజేష్‌ఠాకూర్, పి ప్రభాకర్ రెడ్డి , శశిధర్ రెడ్డి , కృష్ణంరాజు గౌడ్, అరవింద్ గౌడ్ , బాలరాజ్, బద్దం మల్లారెడ్డి తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గతంలో సర్పంచ్... నేడు కౌన్సిలర్

### - పదవి ఏదైనా అభివృద్ధే నా ధ్యేయం
### - కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):**ప్రజల మధ్య నుంచే ఎదిగి, ప్రజల కోసమే పనిచేస్తాననే నిబద్ధతతో ముందుకు సాగుతున్న బండారి శైలజా ఆగిరెడ్డి మరోసారి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. చేవెళ్ల గ్రామ సర్పంచ్‌గా ఐదేళ్ల పాటు సేవలందించిన ఆమె, ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీగా మారిన తరుణంలో 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 333 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. సర్పంచ్ హోదాలో ఉన్నప్పుడు ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, వీధి దీపాల ఏర్పాటు వంటి పనులతో ప్రజల మన్ననలు పొందిన ఆమె, అందుబాటులో ఉండే నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. కౌన్సిలర్‌గా గెలుపొందిన అనంతరం శైలజా ఆగిరెడ్డి మాట్లాడుతూ "ప్రజలే నా బలం, వారి నమ్మకమే నా బాధ్యత" అని పేర్కొన్నారు. ఎప్పుడూ ప్రజ లకు అందుబాటులో ఉంటానని, ఎవరికైనా సమస్య వచ్చినా ముందుండి



పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 15వ వార్డు అభివృద్ధినే తన లక్ష్యంగా తీసుకుని శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్‌ల సహకారంతో చేవెళ్ల మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా అందరినీ కలుపుకుని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు.

# చేవెళ్లలో బి.కాం విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కాం మొదటి సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు, అధ్యాపకులు శ్రీ జి. మహేందర్ ఆధ్వర్యంలో చేపట్టారు. విద్యార్థుల విద్యా ప్రగతిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన పుస్తకాలను సమయానికి అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పాఠ్యపుస్తకాలు పాఠ్యాంశాలపై పట్టు సాధించడంలో, పరీక్షలకు సిద్ధం కావడంలో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించగలరని సూచించారు. అధ్యాపకులు మహేందర్ కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా షాబాద్ మండల ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



**షాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి )**షాబాద్ మండల ఎంఆర్పిఎస్ మాజీ అధ్యక్షుడు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముక్కు విశ్వం జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిత్రులు మాట్లాడుతూ.. .ఆపదలో ఉన్న వారికి లేదనకుండా సహాయం చేసే వ్యక్తి అని ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేడ్ల గూడ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ముక్కు సంజీవ, జ్ఞానేశ్వర్, ముక్కు నర్సింలు,మల్లేశ్, శేఖర్,పాండు, రాధ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అవురం విక్రమ్ రెడ్డి అనే నేను

### మొయినాబాద్ మున్సిపాలిటీ ముర్తుజగూడ 12వ వార్డ్ కౌన్సిలర్‌గా అవురం విక్రమ్ రెడ్డి ఘన ప్రమాణ స్వీకారం



**మొయినాబాద్ : ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీలో 12వ వార్డ్ కౌన్సిలర్‌గా అవురం విక్రమ్ రెడ్డి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కమిషనర్ ప్రజల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 12వ వార్డ్ అభివృద్ధి కోసం శ్రమిస్తానని, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. యువత, మహిళలు మరియు వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ముగింపులో అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.



ఈరోజు కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ శ్రీ నైనర్ గారికి టీజీవో హైదరాబాద్ జిల్లా డైరీ బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంబి కృష్ణ యాదవ్ టీజీవో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్. బి వెంకటయ్య. సంపత్ కుమార్.

## సీఎం సలహాదారు ఏం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన

### గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం, ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి)** సీఎం సలహాదారు ఏం నరేందర్ రెడ్డి దోర్నాకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ ని మర్యాదపూర్వంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,వార్డ్ మెంబర్ ఎం మోహన్, ఎం రవి, ఎం భాస్కర్, ఎం శ్రీనివాస్, ఎం రమేష్,ఎం గణపతి, ఏం లాలు ఎం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలగోల్ల విజయలక్ష్మి అనే నేను

### హిమాయత్‌నగర్ 10వ వార్డ్ కౌన్సిలర్‌గా పలగోల్ల విజయలక్ష్మి ఘన ప్రమాణ స్వీకారం



**మొయినాబాద్ : ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమా యత్‌నగర్ 10వ వార్డ్ కౌన్సిలర్‌గా పలగోల్ల విజయలక్ష్మి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తిని ధులు, అధికారులు, పార్టీ నాయ కులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచిన వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలి పారు. హిమాయత్‌నగర్ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, పారిశుద్ధ్యం, తాగు నీరు, రహదారులు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్య లు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అం ద ుబాటులో ఉంటానని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

## ముదిగొండ ప్రభాకర్ యాదవ్ అనే నేను

### మద్యపాగు మహేష్ అనే నేను

### యెన్కెపల్లి 9, 11వ వార్డ్ కౌన్సిలర్‌లుగా ముదిగొండ ప్రభాకర్ యాదవ్, మద్యపాగు మహేష్ ఘన ప్రమాణ స్వీకారం



**మొయినాబాద్ : ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్‌గా ముదిగొండ ప్రభాకర్ యాదవ్, 11వ వార్డ్ కౌన్సిలర్‌గా మద్యపాగు మహేష్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై నూతన కౌన్సిలర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, యెంకెపల్లి 9వ వార్డ్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. మద్యపాగు మహేష్ 11వ వార్డ్ ప్రజలకు సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు,

# మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా దర్శన్ దుబ్బ సోనియా, వైస్ చైర్‌పర్సన్‌గా గరుగు రాజు ఎన్నిక

### - ఘనంగా ప్రమాణ స్వీకారం



**మొయినాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో చైర్‌పర్సన్‌గా దుబ్బ దర్శన్ సోనియా, వైస్ చైర్‌పర్సన్‌గా గరుగు రాజు ఓటింగ్ ద్వారా ఎన్నికయ్యారు. సమావేశం ప్రశాంత వాతావరణంలో సాగి, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా పూర్తైంది.మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుండి దుబ్బ సోనియా, భారతీయ రాష్ట్రసమితి నుండి కర్రోల్ల శ్రీధర్, భారతీయ జనతా పార్టీ నుండి షాబాద్ కిషన్ పోటీ చేశారు. అలాగే వైస్ చైర్‌పర్సన్ పదవికి కాంగ్రెస్ పార్టీ నుండి గరుగు రాజు, భారతీయ రాష్ట్రసమితి నుండి పాటి పావని, భారతీయ జనతా పార్టీ నుండి పడమటి మమత రెడ్డి బరిలో నిలిచారు. ఓట్ల లెక్కింపు అనంతరం మెజారిటీ సాధించిన దుబ్బ సోనియా, గరుగు రాజు విజయం సాధించారు. దుబ్బ సోనియా 25వ వార్డ్ సభ్యురాలిగా, గరుగు రాజు 22వ వార్డ్ సభ్యుడిగా ఇప్పటికే ఎన్నికైన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రత్యేక అధికారి శ్రీ సి. హెచ్. కృష్ణారెడ్డి (ముఖ్యకార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజాపరిషత్, రంగారెడ్డి జిల్లా) నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌లకు ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువపత్రాలను అందజేశారు. కాంగ్రెస్ తరఫున దుబ్బ సోనియాను 16వ వార్డ్ కౌన్సిలర్ జంగం గీతవనజాక్షి ప్రతిపాదించగా, 18వ వార్డ్ కౌన్సిలర్ చేగురి అరుణ బలపరిచారు. అదే విధంగా గరుగు రాజును 24వ వార్డ్ కౌన్సిలర్ షేక్ వాజిద్ ప్రతిపాదించగా, 5వ వార్డ్ కౌన్సిలర్ సన్వెల్లి అమరేందర్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ జాకీర్ అహ్మద్, మేనేజర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కొత్త పదవులతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికైన ప్రతినిధులు తెలిపారు,

# సామాజిక సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా క్రిస్మస్ ప్రేమ విందు వేడుకలు

### - అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ ఇన్చార్జ్

### - మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కసిష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా ప్రేమావిందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లింగోజిగూడ పాస్టర్స్ ప్రెసిడెంట్ బ్రదర్ ఆనంద్ మేడి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఓ సి, లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మైనార్టీ లీడర్ కాజా మొయినుద్దీన్ , యునైటెడ్ జాక్ ప్రెసిడెంట్ బెజవాడ రవికుమార్ నల్లిమిల్లి మోజస్ క్రిస్టియన్ లీడర్, యూత్ లీడర్ బాలసుందర్రావు పాల్గొన్నారు, మరియు పాస్టర్లు ఏవి ప్రసాద్ సి సి ఓ సి ప్రెసిడెంట్ ఏసు పాదం జనరల్ సెక్రెటరీ మాలిక్ రావు చిగామణి వైద్య విల్సన్ జాన్ విక్టర్ రక్షణరావు జాన్ రమేష్ సిస్టర్ దైవ కృప మరియు ఎల్బీనగర్ కాన్స్టెన్సీ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ దేవానంద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ యొక్క ప్రేమావిందు ప్రాధాన్యతను వివరించారు అనంతరము ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని చేయబడుతున్న కార్యక్రమాలను క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉపాధి అవకాశాలు జరుగుతున్నాయని ఆర్థిక సహాయం యువత విద్యా విషయంలో సంఘాలకు సమాధుల తోట విషయంలో నిరుద్యోగ యువతకు వాహనాలు ఏర్పరచడం విషయంలో ప్రభుత్వం ముందుకు వస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజిక సౌభత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమము అధ్యక్షత వహించిన ఆనంద్ మేడి అందరికీ ప్రేమ ఉంది ఏర్పాటు చేసి కార్యక్రమానికి విచ్చేసిన అశేష క్రైస్తవ విశ్వాసులు ఆనందోత్సవాల మధ్య ముగించారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు



### -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### - బాబుల్ రెడ్డి నగర్ నగర్ లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కలిసిన కాలనీవాసులు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ నుండి మార్కండేయ నగర్ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై స్థానికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాలనీ తరఫున మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ప్రజల ఇచ్చిన వినతి పై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే స్పందిస్తూ హెచ్ఎండబ్ల్యూఎస్ ఒ ఎస్బి అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని అన్నారు.డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, ప్రజలు కలిసి అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమన్నారు. మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, కాలనీలో పెండింగ్‌లో ఉన్న సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. పనులు వేగంగా పూర్తి అయ్యేలా స్థానికులంతా సహకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనంజయ కాళీ దాస్, కిషోర్, సోమ సందీప్, రాములు నాయక్, జంగీర్, శికేందర్, బక్క రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు

## -కాలనీ సమస్యలపై లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయి పర్యటన
## -బడంగ్‌పేట 119 సర్వేనంబర్ పేదలకు కెఎల్ఆర్ భరోసా
## -ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడితో మిఠాయిల పంపిణీ





**మహేశ్వరం ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు సైతం కట్టించి ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీ సమస్యలు, బడంగ్ పేటలో 119 సర్వేనంబర్ లో స్థలాలు ఉన్న లబ్ధిదారులతో బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలు, పేదల ఇళ్లపై వచ్చిన సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీ కాలనీలను పరిశీలించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు కిచ్చెన్నగారు సూచించారు. నాదర్ గుల్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని జిహెచ్ఎంసి అధికారులను లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్ నాయకులు సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పరమశివుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

## - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బిఆర్ఎస్, సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి మన్సూరాబాద్ డివిజన్ మరియు లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు శివాలయాలలో నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహారా ఎస్టేట్స్, జడ్జెస్ కాలనీ, వీరన్నగుట్ట ప్రాంతాల్లోని శివాలయాలను సందర్శించి, భక్తులతో కలిసి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శివుని ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ మరియు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)** చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తారామతి పేట్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులోని బీరప్ప దేవాలయం సమీపంలో ఓ వ్యక్తి( సుమారు 40 నుండి 50 సంవత్సరాల మధ్య) చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడని 100 నెంబర్ కు కాల్ రావడంతో హెడ్ కానిస్టేబుల్ నరసయ్య తదితరులు ఘటన స్థలానికి మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెంది సుమారు మూడు నాలుగు రోజులు అవుతున్నట్లుగా భావిస్తున్నామన్నారు. మృతుడు బ్లూ కలర్ టీ షర్ట్, బ్లాక్ కలర్ పెయింట్ ధరించి ఉన్నాడని, మృతుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్(8712662640) కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ధర్మబిక్షం 104వ జయంతి

## ధర్మబిక్షం విగ్రహ కమిటీ అధ్యక్షులు వేముల కొండల గౌడ్
## రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** దున్నేవాడిదే భూమి అనే తరహాలోనే గీసేవాడిదే చెట్టు అనే నినాదంతో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం అఖిల భారత స్థాయిలో పోరాడిన వ్యక్తి, గౌడ సామాజిక వర్గం,తెలంగాణ సమాజం గర్వించదగ్గ గొప్ప నాయకుడు, ధరబిక్షం అని తెలంగాణా రాజ్యాధికార పార్టీ ఎల్ బి నగర్ ఇంచార్జి రంగా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు వేముల కొండల్ గౌడ్ మాట్లాడుతూ. పుట్టుక తనది బ్రతుకంత ప్రజలది అని అన్నారు. ఎన్నికల్లో ఎప్పుడు ఓటమి ఎరుగని ప్రజా నాయకుడు బొమ్మగాని ధర్మభిక్షం నేడు 104వ జయంతి సందర్భంగా ఈ రోజు ఉదయం 10గంటలకు ఎల్ బి నగర్ లో ధర్మబిక్షంఫోటో కి నివాళులు అర్పిచారు. చేవగాని సైదులు గౌడ్, వేముల రమేష్ గౌడ్, తదితరులు పాల్గోన్నారు.



# హైదరాబాద్‌లో నిర్మాణ రంగంలో అత్యవసర సిబ్బంది అవసరం

## - మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్

**మొయినాబాద్ : ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)** హైదరాబాద్: ప్రముఖ నిర్మాణ సంస్థ మెగా ఇంజనీరింగ్ డ లిమిటెడ్ (ఈపిపిఎల్) లో అత్యవసరంగా సిబ్బంది నియామకాలు చేపడుతున్నారు. నిర్మాణ రంగంలో అనుభవం కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశం. క్రింది హోదాలకు అభ్యర్థులను ఆహ్వానిస్తున్నారు: హైవేస్ సూపర్వైజర్, స్ట్రక్చర్స్ సూపర్వైజర్, వెయ్‌బ్రిడ్జ్ ఆపరేటర్లు, ఆటో లెవెల్ ఆపరేటర్ / సూపర్వైజర్, హెల్పర్లు. సంబంధిత విభాగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది .ఉద్యోగులకు ఉచిత భోజనం మరియు వసతి సదుపాయం కల్పించబడుతుంది. పని ప్రదేశం హైదరాబాద్. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ బయోడేటా (సివి) ను వాట్సాప్ ద్వారా పంపించాలి. సంప్రదించవలసిన ఫోన్ వాట్సాప్ నంబర్: 6301204639. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మాత్రమే సంప్రదించగలరు

# ఉపవాస విరమణ కొరకు పండ్లు పంపిణీ

## - జక్కిడి రఘువీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పవిత్ర ఉపవాసం చేసిన భక్తులకు మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున లెక్చరర్స్ కాలనీ డివిజన్, మన్సూరాబాద్ డివిజన్ మరియు జి ఎస్ ఐ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న శివాలయాల వద్ద ఉపవాస విరమణ విధి కొరకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. వీరన్నగుట్ట – లెక్చరర్స్ కాలనీ డివిజన్ సౌత్ ఎండ్ పార్క్ కాలనీ – మన్సూరాబాద్ డివిజన్ సెంట్రల్ బ్యాంక్ కాలనీ – మన్సూరాబాద్ డివిజన్ త్యాగరాయ నగర్ జి ఎస్ ఐ డివిజన్ శ్రీగణేష్ నగర్ – ఈ కార్యక్రమ నిర్వహణకు మాకు సహకరించిన ఆలయ కమిటీ వారికి, కాలనీ సంక్షేమ సంఘం వారికి, కాలనీ వాసులకు, సోదరులకు, మిత్రులకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకు అందరికీ పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు

# అప్పాల సంధ్య అనే నేను

## మొయినాబాద్ 15వ వార్డ్ కౌన్సిలర్‌గా అప్పాల సంధ్య ఘన ప్రమాణ స్వీకారం





**మొయినాబాద్ : ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ 15వ వార్డ్ కౌన్సిలర్‌గా అప్పల సంధ్య ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు అభిమానులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం సంధ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాల వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు,

# మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డికి ఘన సన్మానం

## -శుభాకాంక్షలు చెప్పిన చెన్గెష్ పూర్ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :-** తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డిని చెన్గెష్ పూర్ గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ గూడెపు శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి తాండూరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ఆదర్శంగా ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు బి బాల్ రాజ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి







**బషీరాబాద్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**బషీరాబాద్ మండలం జీవన్గి కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సోమవారం రోజు ప్రత్యేక పూజలు అభిషేకలు అర్చనాలు నిర్వహించి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి డప్పు వాయిద్యలతో స్వాగతం పలికి ఘనంగా పూలమాల శాలువాతో సన్మానించారు.నవాంద్గీ శివాలయం నందు, నీళ్లపల్లి ఏకాంబిరి రామలింగేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు జీవన్గి గ్రామపెద్దలు, యువకులు, వివిధ గ్రామ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్నిగుండం మహోత్సవం

## -వీరభద్రేశ్వర రుద్ర తాండవ ప్రత్యేక ఆకర్షణ
## -కర్ణాటక పురవంతిక స్వాముల నృత్యాలు



**బషీరాబాద్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి** ఘనంగా అగ్నిగుండం మహోత్సవం వీరభద్రేశ్వర రుద్ర తాండవ ప్రత్యేక ఆకర్షణ కర్ణాటక పురువంతక స్వాముల నృత్యాలు శ్రీమహదేవ లింగేశ్వర జాతరలో ప్రత్యేక ఆకర్షణీయంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు నృత్యాలు చూసి కేరింతలతో ఆనందోత్సవం చేశారు. బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామంలో శ్రీ మహాదేవలింగేశ్వర జాతర ఉత్సవాల,సందర్భంగా గ్రామంలో పల్లకి సేవతో వాడవాడల తిరుగుతూ వీరభద్రేశ్వర రుద్ర తాండవ కర్ణాటక పురవంతక స్వాముల నృత్యాలు ఉదయం 5 గంటల సమయంలో మప దేవుని దేవాలయానికి చేరుకుని అగ్నిగుండ మహోత్సవం అయ్యావారు పూజా కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం పల్లకి సేవతో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, శివ భక్తులు, భారీ ఎత్తున యువత మహిళలు పల్లకి సేవతో అయ్యావారితోనే భక్తులు అగ్నిగుండంలో నడుచుకుంటూ ఓం నమశ్శివాయ అంటూ శివ నామంతో అగ్ని గుండాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, పూజారులు, గ్రామ పెద్దలు యువకులు, శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి నూతన ఉప సర్పంచ్లకు వార్డ్ మెంబర్లకు శిక్షణ

### చౌడాపూర్ మండల ఎంపీడీవో సోమలింగం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో డిపిఓ ఆదేశాల మేరకు ఐదు రోజులు పాటు ఉదయం 8 గంటల నుండి సాయంత్రకాలం 5 గంటల వరకు 24 గ్రామపంచాయతీల నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్లు లకు శిక్షణ తరగతులు ఉంటాయి అన్నారు. చౌడపూర్ రైతువేదికలో 12 గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లకు ఉప సర్పంచ్లకు అదేవిధంగా మరికల్ రైతు వేదికలో 12 గ్రామ పంచాయతీల వార్డ్ మెంబర్లు ఉపసర్పంచ్ లకు శిక్షణ తరగతులు ఉంటాయని మండల పరిషత్ అధికారి సోమలింగం తెలిపారు. ఈ ట్రైనింగ్ లో నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్లు తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీవో సోమలింగం తెలపడం జరిగింది.



# రావులపల్లిలో నేడు ఆర్ఆర్ఆర్ రోడ్డుపై భూ సేకరణకు గ్రామసభ

**పరిగి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని రావులపల్లి గ్రామంలో ఆర్ఆర్ఆర్ (రెడీయల్ రింగ్ రోడ్డు) నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ అంశంపై నేడు గ్రామసభ నిర్వహించనున్నారు. భూ సేకరణపై జనాభిప్రాయం తెలుసు కునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్దార్ తెలిపారు.రావులపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఆర్ఆర్ఆర్ రహదారి వెళ్లనున్న నేపథ్యంలో, జాబితాలో పేర్లు ఉన్న భూయజమానులు తప్పనిసరిగా హాజరుకావా లని అధికారులు కోరారు. ఫిబ్రవరి 17, మంగళవారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ భవనంలో సమావేశం జరగనుంది.ఈ సందర్భంగా జిల్లా అలాగే మండల రెవెన్యూ అధికారులు గ్రామానికి వచ్చి భూయజమానులతో సమావేశమై వారి అభిప్రాయాలు స్వీకరించనున్నారు. భూ సేకరణకు సంబంధించిన వివరాలు, నష్టపరిహారం అంశాలపై చర్చ జరగనున్నట్లు సమాచారం.అందువల్ల సంబంధిత భూయజమానులు, గ్రామస్థులు నిర్ణీత సమయానికి గ్రామసభలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించాల్సిందిగా మండల తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ.శ్రీ.శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ద్వారానికి తొలి పూజ

## చంద్రకాంత్ రెడ్డి గుడి నిర్మాణానికి 40000/వేయిల రూపాయలు విరాళం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ గుడి నిర్మాణం కోసం 40000/ వేయిల రూపాయలను చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పుర్సంపల్లి చంద్రకాంత్ రెడ్డి గర్భ గుడి ద్వారం కోసం విరాళం అందించారు.ఈ సందర్భంగా వారిని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం దగ్గర ద్వారకానికి గ్రామస్తుల ఆధ్వర్యంలో చంద్రకాంత్ రెడ్డి ప్రత్యేకంగా ద్వారకానికి తొలి పూజ నిర్వహించారు.వారికి గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.వారికి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలతో ఆయురు ఆరోగ్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ.ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్ జోగు వెంకటమ్మ శ్రీనయ్య,వార్డ్ మెంబర్ పెంటల చెన్నయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు విష్ణు,జోగు రాములు,పెంటల చంద్రయ్య,పెంటయ్య,ఎడ్ల రమేష్,పెంటల నర్సింలు,తుమ్మ కేశవులు,పెంటల చంద్రయ్య,పెంటల గోపాల్,జోగు సతీష్,మేస్త్రి పెంటల శేఖర్,విజయ్,జోగు యాదయ్య,పెంటల శీను, పెంటల నవీన్,పెంటల రమేష్,కేశవులు,కుమార్ పెంటల చెన్నయ్య మరియు గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్గా గడ్డం అనన్య ఏకగ్రీవ ఎన్నిక



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 17వ వార్డు కౌన్సిలర్గా ఎన్నికైన గడ్డం అనన్య మున్సిపల్ చైర్పర్సన్గా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె కావడం విశేషం. ముందుగా నూతనంగా ఎన్నికైన 34 మంది వార్డు కౌన్సిలర్లతో జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జి ఎన్నికల అధికారి సుధీర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం 10వ వార్డు కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డిని కౌన్సిలర్లు వైస్ చైర్మన్గా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి తోపాటు అన్ని వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధి, ప్రజాసేవలో నూతన బృందం సమిష్టిగా కృషి చేసి వికారాబాద్ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తమైంది.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలకు వికారాబాద్ క్రీడాకారులు సిద్ధం

## - శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్న “4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్--2026” పోటీలకు చార్మినార్ జోన్ తరపున వికారాబాద్ జిల్లా నుండి ఎంపికైన క్రీడాకారులతో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడిని ఎదుర్కొనే పోలీస్ సిబ్బందికి క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు తమ ప్రతిభను చాటి, క్రమశిక్షణతో ఆడి వికారాబాద్ జిల్లాకు, చార్మినార్ జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కేవలం గెలుపు ఓటములే ప్రధానము కాదని, క్రీడా స్ఫూర్తితో పాల్గొనడం అత్యంత ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు. జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి క్రీడాకారుడిని వ్యక్తిగతంగా అభినందిస్తూ, వారికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం క్రీడాకారులతో కలిసి గ్రూప్ ఫోటోలో పాల్గొని వారికి నూతనోత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఐలు డేవిడ్ విజయ్ కుమార్, శ్రీశైలం, నాగరాజు, ఆర్ఎస్ఐలు తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

## -కేక్ తినిపించి శుభాకాంక్షలు చెప్పిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:-** తాండూరు పట్టణం లోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం రోజు పార్టీ సీనియర్ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో తాండూరు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సాబ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సంపత్ కుమార్ ఎంతోమందికి ఆప్తుడుగా ఉంటూ నమ్మిన పార్టీకి తన దైన శైలిలో ముద్ర వేసేలా పనిచేస్తారని చెప్పారు. వైద్య వృత్తిలో ఎంతోమందికి వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్టీ నాయకులు తదితరులున్నారు.

# పరమేశ్వరుడి గుట్టపై ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన డా.మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామంలో ఉన్న పరమేశ్వరుడి గుట్టపై మహాశివరాత్రి సందర్భంగా నిర్వహి ంచిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం మహోత్సవం భక్తి శ్రద్ధల తో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబ ాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తుల హర్షధ్వానాల మధ్య అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు గోపాల్, ప్రభాకర్ రెడ్డి, అనంతరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గయాజ్, వేణుగోపాల్ రెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

# హామీని నిలబెట్టిన నాయకత్వం...

**ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన కేసారం సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య**

**ఆర్థిక సహాయంగా 25 వేల చెక్కు అందజేత**

**ఎన్నికల హామీ అమలు గ్రామ ప్రజల ప్రశంసలు**



**మోమిన్ పేట్ ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి )** మోమిన్ పెట్ మండల్ కేసారం గ్రామంలో ప్రజా ప్రతినిధి అంటే మాట నిలబెట్టే నాయకుడనే నమ్మకాన్ని మరొక్కసారి సాక్షాత్కరించారు గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామానికి చెందిన ఓ ఆడబిడ్డ పెళ్లికి రూ.25,000 ఆర్థిక సహాయం అందించి ప్రజల మనసులు గెలుచుకున్నారు.గ్రామీణ కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లి ఒక పెద్ద బాధ్యతగా భావిస్తారు. అలాంటి సమయంలో సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య ముందుకు వచ్చి ఆర్థికంగా చేయూతనందించడం అభినందనీయం. ఎన్నికల హామీ కేవలం మాటల్లో కాకుండా చేతల్లోనూ ఉండాలనే తన నిబద్ధతను ఆయన ఈ చర్య ద్వారా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, “ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా తొలి బాధ్యత. గ్రామంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి. ముఖ్యంగా ఆడబిడ్డల భవిష్యత్తు భద్రంగా ఉండేలా చేయడం మనందరి కర్తవ్యం” అని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరై సర్పంచ్‌ను అభినందించిన మాజి ఎంపీపీ బీఆర్ఎస్ మోమిన్‌పేట్ మండల అధ్యక్షులు దబ్బాని వెంకట్ మాట్లాడుతూ, “గ్రామ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం నిజమైన ప్రజా నాయకత్వానికి నిదర్శనం” అని అన్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు. “మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడు మా గ్రామానికి దక్కడం మా అదృష్టం” అని గ్రామస్తులు పేర్కొన్నారు.కేసారం గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమాంతరంగా సాగుతున్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ సేవా కార్యక్రమం ఇతర ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, నాయకత్వానికి కొత్త అర్థాన్ని అందించింది.గ్రామ సంక్షేమానికి అంకితభావంతో ముందుకు సాగుతున్న సర్పంచ్ గుజ్జరి కిష్టయ్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# వికారాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు




**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి):** జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికల కోసం ఈ సమావేశాలు నిర్వహి ంచారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ మున్సిపల్ సమావేశానికి అదనపు కలెక్టర్ సుధీర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, కొడంగల్‌కు అదనపు కలెక్టర్ రాజేశ్వరి, తాండూర్‌కు డీఆర్ఓ మంగీలాల్, పరిగికి ఆర్డీఓ వాసు చంద్ర బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శ కాల మేరకు ఉదయం 11 గంటలకు సమావేశాలు ప్రారంభమయ్యాయి. తెలుగు అక్షరమాల క్రమంలో నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులైన ఎమ్మె ల్యేలు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కోరమ్ పూర్తిగా ఉన్నట్లు నిర్ధారించుకుని ఎన్నికల ప్రక్రియ ప్రారంభి ంచారు. వికారాబాద్ మున్సిపల్ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి గద్దం అనన్య ఎన్నిక య్యారు. చేతులెత్తే విధానంలో నిర్వహించిన ఎన్నికలో ఆమె విజయం సాధించారు. ఇదే తరహాలో కొడంగల్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్.ఎం. ప్రశాంత్ కుమార్, వైస్ చైర్ పర్సన్‌గా మూడవత్ శంకర్ ఎన్నికయ్యారు. పరిగి మున్సిపల్ చైర్ పర్సన్‌గా కుడుముల రజిత, వైస్ చైర్ పర్సన్‌గా హనుమంతు గెలుపొందారు. తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా పట్లొళ్ల నీరజ, వైస్ చైర్ పర్సన్‌గా అబ్దుల్ రాజాక్ ఎన్నిక య్యారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి, ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చిత ంగా అమలు చేశారు. సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి.




# మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవికి రాజీనామా చేసిన పట్లోళ్ళ బాల్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :-** తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవికి పట్లోళ్ళ బాల్ రెడ్డి రాజీనామా చేశారు. సోమవారం రోజు తన వ్యక్తిగత కారణాల రీత్యా చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు జరిగన మున్సిపల్ ఎన్నికలలో 12 వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన ఆయన సతీమణి పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డికి మున్సిపల్ చైర్ పర్సన్‌గా అవకాశం రావడంతోనే ఆ పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. పార్టీ అధిష్టానంతో సంప్రదించి మార్కెట్ కమిటి చైర్మన్ పదవికి రాజీనామా చేసే విధంగా సంప్రదింపులు చేశామని చెప్పారు. ఒకే కుటుంబానికి రెండు పదవులు రావడం పట్ల పార్టీ నిర్ణయం మేరకు బాల్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరలోనే రాజీనామా ఆమోదించిన తదుపరి నూతన పాలకవర్గం నియామకం జరుగుతుందని చెప్పారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

## -శివనామ స్మరణతో మార్మోగిన జీవన్గి
## -ఘనంగా రథోత్సవం
## -నేడే కుస్తీ పోటీలు



**బషీరాబాద్ ఫిబ్రవరి 16ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో కాగ్ననది ఒడ్డున వెలసిన సుప్రసిద్ధమైన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహాశివరాత్రి పురస్కరించుకొని సోమవారం రోజు అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం పట్లోళ్ల సునీత వీరారెడ్డిని కూర్చోబెట్టి అంగరంగ వైభవంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలి రావడం జరిగింది గ్రామంలో యువకులు మహిళలు కళ్యాణ మండపంలో భక్తుల సమక్షంలో పూజారుల చేత కర్ణాటక హల్కటి మునీంద్ర శివ చార్యుల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తుల కోలహాల మధ్య డప్పులతో స్వామివారి రథోత్సవానికి పూల అలంకారతో ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబ్ చేయడం జరిగింది. రథోత్సవానికి అన్ని రకాల కుంభంతో పూజా కార్యక్రమం చేసి శ్రీ మునీంద్ర స్వామి వారిని రథంలో కూర్చోబెట్టి, ఆలయ కమిటీ గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు రథన్ని లాగుతూ హర హర మహాదేవ అని శివనామ స్మరణంతో జీవన్గి మొత్తం మారుమోగడంతో జీవన్గి గ్రామ పెద్దలు యువకులు ఆనందోత్సవం చేశారు. మరియు ఆలయ కమిటీ వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

నేడే కుస్తీ పోటీలు

బషీరాబాద్ మండలం జీవన్గి మహాశివరాత్రి ఉత్సవాలు కుస్తీ పోటీలు ప్రత్యేకత ఉంటుంది కాగ్న నది ఇసుక దిబ్బలో ఆదివారం రోజ కుస్తీ పోటీలు ఎనిమిది గంటలకు ప్రారంభమవుతాయి ని ,వివిధ గ్రామాల నుండి ఇతర రాష్ట్రాల నుండి కర్ణాటక మహారాష్ట్ర నుండి కుస్తీ పైల్వాన్లు మరియు తెలంగాణ జిల్లాల నుండి వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున యువకులు తరలి రావడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. కుస్తీ పోటీలు అయిన తర్వాత ఆలయ కమిటీ వారు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నీరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**బంట్వారం మండల కేంద్రంలోని**
**ఇందిరమ్మ ఇండ్లకు మార్క్ అవుట్**
**నిరుపేదలను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్**
**లబ్ధిదారులు నియమనిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి**
**ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దొరేటి సుధాకర్**

**బంట్వారం,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దోరేటి సుధాకర్ అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక నాయకులు లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు మార్క్ అవుట్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదల సొంతింటి కలను నిజం చేస్తుందని అన్నారు, లబ్ధిదారులు నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ



ఇండ్లను నిర్మించుకోవాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నుర్నపల్లి నర్సింలు, ఆలంపల్లి శ్రీనివాస్, సిద్ధిరాములు స్వామి, వార్డ్ మెంబర్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, బల్వంత్, రమేష్, మచ్చేందర్, చంద్రప్ప, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ దౌర్జన్యాల వల్లే చైర్మన్ పీఠం దక్కలేదు

## - బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కుమ్మరిపల్లి గోపాల్
## వికారాబాద్‌లో బీఆర్ఎస్ మీడియా సమావేశం




**వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి16 (ప్రజా జ్యోతి):** అధికార పార్టీ నేతల దౌర్జన్యాలు, భయభ్రాంతుల సృష్టి కారణంగానే వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోలేకపోయిందని బీఆర్ఎస్ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్ ఆరోపించారు. ప్రజల పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం బీఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన 34 వార్డుల కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన 11 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారని, వారిలో 10 మంది తమతో ఉన్నారని, ఒకరు కాంగ్రెస్‌లో ఉన్నారని వివరించారు. వికారాబాద్ ప్రజలు ఆలోచించి ఓట్లు వేశారని, కానీ అధికార పార్టీ జిమ్మిక్కులు, ఒత్తిళ్లు, దౌర్జన్యాల కారణంగా మున్సిపల్ చైర్మన్ పదవి దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు తమ వార్డులకే కాకుండా పట్టణంలోని అన్ని వార్డుల సమస్యలను లేవనెత్తి పరిష్కారం అయ్యేలా చైర్మన్, వైస్ చైర్మన్‌పై ఒత్తిడి తెస్తారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పలు సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, మున్సిపల్ పరిధిలోనూ పలు సమస్యలు కొత్త పాలకవర్గాన్ని ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. నూతన చైర్మన్, వైస్ చైర్మన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోకి మీడియాను అనుమతించని అధికారులపై గోపాల్ మండిపడ్డారు. "ఇదేనా ప్రజా పాలన" అంటూ ప్రశ్నించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు గడ్డమీది పాండు, వేణుగోపాల్, జయరాజ్, తహెరా బేగం, రాయికల్ జగదీశ్వరి, మల్లేశం, అనంత లక్ష్మీ, మమత అంజయ్య, హరిప్రియా ప్రశాంత్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల



**పరిగి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గెలుపొందిన కౌన్సిలర్లకు పూల మాలలతో, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిగి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లు కట్టుబడి పనిచేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకతతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమీనా బేగం, మీర్ తాహేర్ అలీ, శివనోళ్ళ చంద్రకళ భాస్కర్, తుమ్మల బావి సునీత, బి. రవి కుమార్, వరాల రవీంద్ర, ఆనం సరిత, మిడి గడ్డ శ్రీనివాస్, కురువ నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

## యాలాల మాజీ సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు



**యాలాల్ (ఫిబ్రవరి 16) ప్రజా జ్యోతి** మహాశివరాత్రి పర్వదినం వేడుకలను యాలాల మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిం చి శివుని దర్శించుకున్న యాలాల సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చైర్మన్ సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు శివ నామస్మరణలతో శైవక్షేత్రాలు మార్మోగాయి. శివరాత్రి సందర్భం గా దేవాలయం,శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పండుగను పురస్కరించుకుని కుటుంబంలోని చిన్నా ,పెద్ద అంతా తరలివచ్చి ఆలయాల్లో వెలసిన శివుని,శివలింగానికి, నందీశ్వరుడికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి ప్రీతిపాత్రమైన బిల్వపత్రాలను సమర్పించుకున్నారు అదేవిధంగా ఆలయాల్లోని అభిషేకాలతో తడిసి ముద్దయ్యాయి. మహా శివరాత్రిని పురస్కరించుకుని శివున్ని దర్శించుకునేందుకు ఆలయాలకు వేలాధిగా భక్తులు తరలిరావడంతో ఆలయాన్ని కిట కిటలాడాయి. మరోవైపు శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు సాయంత్రం వేళ శివున్ని దర్శించుకుని ఫలహారాలు తీసుకుని దీక్షలను విరమించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సోమసాద్ మహారాజ్ పూజ

## ప్రత్యేక పూజలు పాల్గొన్న సర్పంచ్ శాంతి గోపాల్



**బషీరాబాద్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి** ఘనంగా సోమసాద్ మహారాజ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శాంతి గోపాల్భోజ్యానాయక్ తాండ సర్పంచ్ శాంతి గోపాల్ మాట్లాడుతూ దాదాపుగా ఆరువందల సంవత్సరాల క్రితం మర్రి చెట్టు వద్ద వెలసిన శ్రీ సోమసాద్ మహారాజ్ పూజ కార్యక్రమాన్ని ఆ నాటి నుండి నేటి వరకు ఎంతో పవిత్రంగా భావించే పూజ కార్యక్రమాన్ని పెద్దలు తలపెట్టిన అనవాయితిని నేటి వరకు కొనసాగించడం ఎంతో సంతోషకరమని ఈ సందర్భం గా తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్నిప్రతి సంవత్సరం శివరాత్రి పర్వది నాన రాత్రి గ్రామస్థులు అందరు గుడి వద్ద జాగారం చేసి ఉపవాసాలు పాటిస్తూ మరుసటి రోజు అన్నదానం కార్యక్రమం ద్వారా ఉపవాస దీక్షను విరమించడం జరుగుతుంది అని తెలిపారు ఇ కార్యక్రమం లో సర్పంచ్ శాంతి గోపాల్, ఉప సర్పంచ్ తుల్జ్య,తాండ నాయక్ రాజు, కార్ భారీ సూర్య నాయక్, డావ్ వాల్య నాయ క్, గుడి పూజారులు గోపాల్ బావోజీ, శంకర్ బావోజీ, ధన్సింగ్ బావోజీ, గ్రామ నాయకులు,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగి